**ప్రధాన మంత్రి భూటాన్ యొక్క నాల్గవ రాజుతో సమావేశం అయ్యారు మరియు ప్రపంచ శాంతి ప్రార్థన ఉత్సవంలో (నవంబర్ 12, 2025) పాల్గొన్నారు**

నవంబర్ 12, 2025

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు థింపులో గౌరవనీయులైన భూటాన్ నాల్గవ రాజు అయిన జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్‌తో సమావేశమయ్యారు.

2. ప్రధానమంత్రి గౌరవనీయులైన నాల్గవ రాజు 70వ పుట్టిన వార్షికోత్సవ సందర్భంగా ఆయనను సత్కరించారు మరియు గౌరవనీయులైన రాజు మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం భారత ప్రభుత్వం మరియు ప్రజల శుభాకాంక్షలు మరియు ప్రార్థనలను తెలియజేశారు. భారతదేశం-భూటాన్ స్నేహాన్ని మరింత బలోపేతం చేయడంలో తన నాయకత్వం, సలహా మరియు మార్గదర్శకత్వం కోసం ప్రధాన మంత్రి గౌరవనీయులైన నాలుగవ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. ద్వైపాక్షిక సంబంధాలు, పరస్పర ఆసక్తి ఉన్న అంశాల పై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా, ఇరు దేశాల ప్రజలను సన్నిహితంగా తీసుకువచ్చే ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక బంధాలను వారు ప్రధానంగా పేర్కొన్నారు.

3. థింపులో కొనసాగుతున్న ప్రపంచ శాంతి ప్రార్థన ఉత్సవంలో భాగంగా, ప్రధాన మంత్రి గౌరవనీయులైన భూటాన్ రాజు, గౌరవనీయులైన భూటాన్ యొక్క నాల్గవ రాజుతో పాటు చాంగ్లిమిథాంగ్ స్టేడియంలో నిర్వహించబడిన కాలచక్ర ప్రారంభ వేడుకలలో పాల్గొన్నారు. భూటాన్ ప్రధాన మఠాధిపతి అయిన జే ఖెన్‌పో ప్రార్థనలకు అధ్యక్షత వహించారు.

థింపు

నవంబర్ 12, 2025